
కార్తికం.. భక్తి పరవశం



కుండలేశ్వరాలయంలో కుండలేశ్వరుడు



కోటిపల్లి ఛాయాసోమేశ్వర స్వామికి లక్ష బిల్వార్చన



యానాం పుష్కరాల స్నానఘట్టంలో పూజలు

ఉండ్రాజవరం, బొమ్మూరు, కొంతమూరు, న్యూస్‌టుడే: కార్తికమాసం ప్రారంభంతో ఉమ్మడి జిల్లాలోని ఆలయాలు కిటకిటలాడాయి. మంగళవారం భక్తులు పెద్దఎత్తున గోదావరి, సముద్రాల్లో పుణ్యస్నానాలు చేసి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ద్రాక్షారామ భీమేశ్వరస్వామి ఆలయంలో ఉదయం నుంచి రద్దీ నెలకొంది. కోటిపల్లిలో ఛాయాసోమేశ్వరస్వామి స్వామివారికి లక్ష బిల్వార్చన, రాజరాజేశ్వరీదేవికి సామూహిక కుంకుమార్చనలు జరిపించారు.



బొమ్మూరు శివాలయంలో విశేష అలంకరణ



ఉండ్రాజవరం: కె.సావరంలో దుర్గామల్లేశ్వరస్వామి

ఘాట్‌లపై దృష్టి పెట్టాలి..

రాజమహేంద్రవరం, కడియం, కొవ్వూరు, తాళ్లపూడి, ఉండ్రాజవరం, నిడదవోలు మండలాల్లోని స్నానపు ఘాట్‌ల్లో భక్తులు పుణ్యస్నానాలు చేస్తారు. కానీ ఇక్కడ సరైన సదుపాయాలు లేవు. దుస్తులు మార్చుకునేందుకు, జల్లు స్నానాలు చేసేందుకు, విద్యుత్తు దీపాల ఏర్పాటు తదితర సౌకర్యాలు కల్పించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అమరవీరులను స్ఫూర్తిగా తీసుకోవాలి



మాట్లాడుతున్న డైరెక్టర్ విజయ్‌కుమార్

రాజానగరం, న్యూస్‌టుడే: అటవీ అమరవీరుల ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అకాడమీ డైరెక్టర్ బి.విజయ్‌కుమార్ అన్నారు. రాష్ట్ర అమరవీరుల దినోత్సవం సందర్భంగా దివాన్‌చెరువు పరిధిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అకాడమీలో మంగళవారం అమరవీరులకు నివాళులర్పించారు. డైరెక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా లాలాచెరువుకు చెందిన ఐఎస్ఎఫ్ అధికారి పి.శ్రీనివాస్ కర్ణాటకలో విధినిర్వహణలో ఉండగా హత్యకు గురయ్యారని, ఆయన స్మృతికి గుర్తుగా అమరవీరులకు నివాళులర్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 23 మంది అటవీశాఖ అధికారులు, సిబ్బంది విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయారన్నారు. అమరవీరుల స్ఫూర్తితో అటవీసంపద, వన్యప్రాణుల సంరక్షణకు అంకితభావంతో పనిచేయాలని డైరెక్టర్ సూచించారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతీ, యువకులు, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. జిల్లాలోని అభ్యర్థులకు కారు డ్రైవింగ్, పుట్టగొడుగుల పెంపకం, పచ్చళ్లు, అప్పడాలు, అగరబత్తీల తయారీలో శిక్షణ అందించనున్నారు. ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. శిక్షణ కాలంలో భోజనం, వసతి, టూల్ కిట్, రెండు జతల యూనిఫాంలను ఉచితంగా అందించడంతో పాటు ఒకసారి రానుపోను ప్రయాణ ఖర్చులు చెల్లిస్తారు. శిక్షణ పూర్తిచేసుకున్న వారిలో ఆసక్తి ఉన్నవారికి స్వయం ఉపాధి ప్రారంభించేందుకు రుణ సదుపాయం కల్పిస్తారు. దరఖాస్తుకు అవసరమైన పత్రాలు పదోతరగతి ధ్రువపత్రం, ఆధార్, రేషన్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులు, మూడు పాస్‌పోర్టు సైజు ఫొటోలను ఆల్కాట్ గార్డెన్స్, ఐఎల్‌టీడీ జంక్షన్ సమీపంలో శిక్షణా కేంద్రంలో అందించాలని తెలిపారు.

అంతర్జాతీయ స్థాయి జంప్‌రోప్ పోటీలకు ఎంపిక



భార్గవ్‌సూర్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

తాళ్లపూడి: తాళ్లపూడి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి శంకరపు భార్గవ్‌సూర్య అంతర్జాతీయ స్థాయి జంప్‌రోప్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని సుబ్బలక్ష్మి తెలిపారు. మహారాష్ట్రలోని నాందేడ్‌లో గత నెల 28 నుంచి ఈ నెల ఒకటో తేదీ వరకు జరిగిన జాతీయస్థాయి పోటీల్లో ద్వితీయస్థానం సాధించాడని, ఈ నెల 29 నుంచి వచ్చేనెల ఒకటో తేదీ వరకు థాయిలాండ్‌లో జరిగే అంతర్జాతీయ పోటీల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు. పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో భార్గవ్‌సూర్యను సన్మానించారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన కేశవ, స్నేహను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ ఛైర్మన్ పద్మకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph. 81422 92071.

BUILDING CONSTRUCTION

Laying BT & CC Roads, Land Scaping works, Building Construction, Electrical & Plumbing works. Sree Gayatri Dev, ✆ 9618057636

JOBS

గుంటూరులోని ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు కనీసం 1 సం॥ అనుభవం కలిగిన 10 వతరగతి అర్హత గల సెక్యూరిటీ గార్డులు, ఇంటర్మీడియెట్ అర్హత గల సూపర్‌వైజర్లు కావలెను. సెక్యూరిటీ గార్డుకు రూ. 14000/- & సూపర్‌వైజర్‌కు రూ. 15000/- జీతం ఇవ్వబడును. ఆసక్తి గలవారు సంప్రదించగలరు. Contact Cell: 88865 19121, 79815 71333.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ మా నూతన బ్రాంచ్ కాకినాడలో కమీషన్‌పై పనిచేయుటకు ఏజెంట్లు కావలెను. Contact Cell: 80962 27889.

కాకినాడలో ఆఫీస్ నందు Work చేయుటకు టెలికాలర్స్, మార్కెటింగ్ కొరకు M/F కావలెను. జీతం 12 నుండి 15 వేలు Contact Cell: 80740 71177.

రాజమండ్రి మాఎలక్ట్రానిక్స్ షోరూంలో పనిచేయుటకు 10th చదివిన బాయ్స్ కావలెను. జీతం+ ESI+ PF కలదు. ✆ 94947 11544, 99488 65936.

క్యూరోష్యూర్ హోమ్‌కేర్, దిల్‌సుఖ్ నగర్. వృద్ధులను చూసుకోవడానికి 24 గంటలు ఉండే కేర్‌టేకర్ కావలెను. ఉచిత భోజనం & వసతి కల్పించబడును. జీతం: 15,000-30,000. ✆ 9666796641

SECURITY GUARDS

రాజమండ్రిలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను, 10వ తరగతి చదివిన అభ్యర్థులు కావలెను. జీతం: 14,234/ 8 గంటలు/ 26 రోజులకు, ESI, PF, బోనస్, లీవ్, గ్రాట్యుటీ మరియు క్యాంటీన్ సౌకర్యం కలదు. ప్రతి 6 నెలలకు ఒకసారి జీతం. రూ.300 నుండి 400 వరకు పెంచబడును. శ్రీనివాస్: 9154466069, 9848548538.

పిఠాపురం దగ్గరలో హాస్పిటల్‌కు లేడీ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం 11 వేలు, మేల్ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం 15 వేలు. Cell: 97057 67888.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **6-25** పైII

అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సత్యదేవుని హుండీ ఆదాయం రూ.1.63 కోట్లు

గజల్ శ్రీనివాస్ గీతం ఆవిష్కరణ

అన్నవరం: అన్నవరం సత్యదేవుని హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. 40 రోజులకు గానూ ఛైర్మన్ ఐ.వి.రోహిత్, ఈవో చక్రధరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారుల సమక్షంలో హుండీలను తెరచి లెక్కింపు చేపట్టారు. రూ.1,54,16,599 నగదు, రూ. 9,08,862 చిల్లర నాణెలు మొత్తం రూ. 1,63,25,461 ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. సగటున రోజుకు రూ.4,08,136 ఆదాయం, 38 గ్రాముల బంగారం, 467 గ్రాముల వెండి, పలు విదేశీ డాలర్లు కూడా వచ్చాయి. కార్తికమాసంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా వ్రతాలు నిర్వహించేలా వ్రత పురోహితులతో ఈవో సమావేశం నిర్వహించారు. స్వామివారి గిరిప్రదక్షిణపై గజల్ శ్రీనివాస్ రచించిన గీతాన్ని ఆవిష్కరించారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	16,000
పాతకాయ: గండేరా	26,000
గటగట	23,000
కొత్తకాయ: గండేరా	23,000
గటగట	22,000
నీటి కాయ (వెయ్యింటికి): పాత (ముక్కుడు) కాయ	19,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్: 15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	228-00
స్కిన్‌లెస్	257-00

ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్‌పై భార్య ఫిర్యాదు

రాజానగరం: ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్న ఓ కానిస్టేబుల్‌పై అతని భార్య ఫిర్యాదు చేశారు. ఎస్సై ప్రియకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న తన భర్త రామకృష్ణరాజు తనను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారని, చర్యలు తీసుకోవాలని శాంతి అనే మహిళ రాజానగరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2012లో తమకు వివాహం జరిగిందని, తమకు ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారు. వివాహమైన నాటి నుంచి తన భర్త మలికిపురం మండలంలో స్వగ్రామమైన గొల్లపాలెం గ్రామంలో వేరే మహిళతో వివాహేతర సంబంధం కలిగి ఉన్నారన్నారు. ప్రస్తుతం ఆయన అన్నవరం, ప్రత్తిపాడు ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారన్నారు. పిల్లల చదువుల నిమిత్తం రాజమహేంద్రవరం గ్రామీణం తొర్రేడులో ఉంటున్నామన్నారు. తాను ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నానన్నారు. రామకృష్ణరాజు తరచూ తొర్రేడు వచ్చి తనపై భౌతికంగా దాడి చేయడమే కాకుండా మానసికంగా వేధిస్తున్నాడని అందులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బంగారు దుకాణంలో భారీ చోరీ

రూ.10 లక్షల నగదు, 3 కిలోల వెండి అపహరణ

మసీదుసెంటర్(కాకినాడ): కాకినాడలో బంగారు దుకాణంలో భారీ చోరీ జరిగింది. అర్ధరాత్రి వేళ గుర్తు తెలియని దుండగుడు చొరబడి రూ. 10 లక్షల నగదు, 3 కిలోల వెండి కడ్డీలను చోరీ చేశాడు. దీనిపై మూడో పట్టణ పోలీసులు మంగళవారం చోరీ కేసు నమోదు చేశారు. నగరంలోని గోల్డ్‌మార్కెట్ సెంటర్‌లో షికార్లర్ మున్నా, జె.సతీష్‌లు నేషనల్ గోల్డ్ టెస్టింగ్ షాప్ నిర్వహిస్తున్నారు. ఇక్కడ బంగారు, వెండి పాత ఆభరణాలు మెల్టింగ్ చేస్తారు. ఈ నెల 9న రాత్రి 10 గంటలకు వారు దుకాణాన్ని మూసి షట్టర్‌కు తాళాలు వేసి ఇంటికి వెళ్లిపోయారు. తర్వాత రోజు మంగళవారం ఉదయం 7.30 గంటలకు యజమానులు దుకాణానికి రాగా షట్టర్‌కు తాళం లేదు. లోపలకు వెళ్లి చూడగా రూ.10 లక్షలు నగదు, పాత వెండికి సంబంధించిన సుమారు రూ.3 లక్షలు విలువజేసే 3 కిలోల మెల్టింగ్ బార్స్ చోరీకి గురైనట్లు గుర్తించారు.

మాస్క్ పెట్టుకుని.. సైకిల్‌పై వచ్చి..

బాధితుడు మున్నా ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలాన్ని కాకినాడ డీఎస్పీ దుర్గారావు, త్రీటౌన్ సీఐ కేవీఎస్ సత్యనారాయణ పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించారు. సీసీ కెమెరాల్లోని దృశ్యాలను చూడగా, సుమారు 35 ఏళ్ల వ్యక్తి సైకిల్‌పై వచ్చి చోరీకి పాల్పడినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. నిందితుడు ముఖానికి మాస్క్ ధరించాడని, రాడ్డుతో తాళం పగలకొట్టాడని పోలీసులు తెలిపారు. అతడిని పట్టుకునేందుకు 4 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం

ధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ నిరంజన్ దొర (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.88951 44004, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 89858 67892

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6(2), 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు " అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ వెంకట సాయి ఈశ్వర పౌల్ట్రీస్, ప్రొప్రయిటర్ : శ్రీమతి మారెడ్డి దివ్య, భర్త : ఎమ్. అనిల్ కుమార్, డోర్ నెం.1-5ఎ, భీమోలు గ్రామం, గోపాలపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా. శ్రీ మారెడ్డి అనిల్ కుమార్, తండ్రి : ఎమ్. జగ్గారావు, డోర్ నెం.1-5ఎ, భీమోలు గ్రామం, గోపాలపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా. శ్రీ తోట రామ చంద్రుడు, తండ్రి : టి. సీతారామయ్య, డోర్ నెం.12-21, అశోక్ నగర్, పరింపూడి గ్రామం, కొయ్యలగూడెం మండలం, ఏలూరు జిల్లా. శ్రీమతి ఎమ్. దివ్య, భర్త : ఎమ్. అనిల్ కుమార్, డోర్ నెం.1-5ఎ, భీమోలు గ్రామం, గోపాలపురం మండలం, తూర్పు గోదావరి జిల్లా. శ్రీమతి తోట శైలజ, భర్త : టి.రామచంద్రుడు, డోర్ నెం.12-21, అశోక్ నగర్, పరింపూడి గ్రామం, కొయ్యలగూడెం మండలం, ఏలూరు జిల్లా. డిమాండ్ నోటీసు తేదీ: 01-03-2023

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.01.03.2023 నాటికి రూ.3,27,44,479/-

ప్రస్తుత బకాయి మొత్తం : తేది.09-11-2026 నాటికి రూ.3,16,09,272.41 పై + తేది.10.11.2026 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూలు ఆస్తి వివరములు:

ఆస్తి-1: పశ్చిమ గోదావరి జిల్లా, పరింపూడి రెవెన్యూ గ్రామం, పోలవరం ఆర్ & బి రోడ్డు దగ్గర, ఆర్.ఎస్.నెం.541/1 లోని ఎ.2.72 సెంట్లు లేదా 13164.81 చ॥గ॥లు ఆర్.ఎస్.నెం.88/1 లోని ఎ.0.24 సెంట్లు లేదా 1161.61 చ॥గ॥లు, ఆర్.ఎస్.నెం.87 లోని ఎ.4.67 సెంట్లు లేదా 22602.79 చ॥గ॥లు, ఆర్.ఎస్.నెం.92 లోని ఎ.1.86 సెంట్లు లేదా 9002.39 చ॥గ॥లు, మొత్తం ఎ.9.49 సెంట్లు లేదా 45931.60 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ నివాస స్థలం యావత్తు ఆస్తి జంగారెడ్డిగూడెం ఎస్ఆర్ఓ, రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.3822/2015, తేదీ.23.03.2015 ప్రకారం శ్రీ తోట రామచంద్రుడు, తండ్రి : టి. సీతారామయ్య గారికి చెందినది. హద్దులు: తూర్పు : పాలి వీర రాఘవులు గారి భూమి, దక్షిణం : కడగట్ల మహాలక్ష్మి గారి భూమి, పడమర : కాలువ, ఉత్తరం : రోడ్డు.

రిజర్వు ధర : రూ.5,20,00,000/- ధరావత్తు : రూ.52,00,000/- బిడ్ పెంపుదల : రూ.1,00,000/-

గమనిక: ఎస్ఎ నెం.493/2024ను ఋణగ్రహీత/హామీదారు డిఆర్‌టి, విశాఖపట్నంలో దాఖలు చేశారు, కానీ స్టే మంజూరు కాలేదు.

ఇ-వేలం తేదీ : 30-11-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:11-11-2026 నుండి 29-11-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి. 2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం తేదీలోపు PSB Alliance యొక్క వెబ్‌సైట్ https://baanknet.com నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 09-11-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచి, సికింద్రాబాద్

ఇ.నం. 5-9-76, 2వ & 3వ అంతస్తులు, ప్రభాత్ టవర్స్, అమరావతి LHO ఎదురు, చాపెల్‌రోడ్, గన్‌ఫౌండ్రి, హైదరాబాద్-500001. ఇ-మెయిల్: id: team1samb.sec@sbi.co.in, ఫోన్: 040-23251941

స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకము ప్రకటన

అనుబంధం-IV-A

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 9(1) మరియు రూల్ 8(6)లతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకము ప్రకటన.

రుణగ్రహీత(లు) మరియు గ్యారంటర్(ల)కు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా M/s శ్రీ గణేశ్వర రైస్ టెక్‌నకు దిగువ తెలిపిన మరియు దీని గ్యారంటర్(ల)చే ప్రాతినిధ్యం వహించబడుచున్నది. (1) M/s శ్రీ గణేశ్వర రైస్ టెక్‌నకు ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ మనుకొండ సత్తిరెడ్డి, D.No. 3-1/3/1, కెనాల్ రోడ్, బిక్కవోలు, తూర్పుగోదావరి జిల్లా-533343. (2) శ్రీ మనుకొండ సత్తిరెడ్డి తండ్రి మనుకొండ రామమూర్తి, కీ.శే. మనుకొండ పద్మావతి భర్త మనుకొండ సత్తిరెడ్డి, D.No. 16-62, మెయిన్‌రోడ్, లక్ష్మీనారాయణ టెంపుల్ దగ్గర, బిక్కవోలు, తూర్పుగోదావరి జిల్లా-533343 వారి యొక్క చట్టబద్ద వారసులు. (3) శ్రీ యరకరెడ్డి శ్రీధర్ రెడ్డి, తండ్రి వై.సుబ్బారెడ్డి, గ్యారంటర్, D.No. 16-11, కచేరి చావిడి దగ్గర, బిక్కవోలు, తూర్పుగోదావరి జిల్లా-533343. (4) శ్రీ మనుకొండ సత్తిరెడ్డి, తండ్రి మనుకొండ రామమూర్తి, మేనేజింగ్ పార్ట్‌నర్, D.No. 16-62, మెయిన్‌రోడ్, లక్ష్మీనారాయణ టెంపుల్ దగ్గర, బిక్కవోలు, తూర్పుగోదావరి జిల్లా-533343. (5) శ్రీమతి రొండ సుస్మిత, భర్త ఆర్.శ్రీనివాస రెడ్డి, గ్యారంటర్ GF-C, శాంత సౌధ అపార్ట్‌మెంట్స్, ఆర్‌టిసి కాలనీ, 3వ రోడ్, పంట కాలువ రోడ్, వెంకటేశ్వరపురం, విజయవాడ, కృష్ణాజిల్లా-520010. 6. శ్రీ మనుకొండ సత్తిరెడ్డి తండ్రి మనుకొండ రామమూర్తి, గ్యారంటర్, D.No.16-62, మెయిన్ రోడ్, లక్ష్మీనారాయణ టెంపుల్ దగ్గర, బిక్కవోలు, తూర్పుగోదావరి జిల్లా-533343. 7.శ్రీమతి రొండ సుస్మిత భర్త ఆర్. శ్రీనివాసరెడ్డి, కీ॥శే॥ మనుకొండ పద్మావతి, భర్త: ఎం. సత్తిరెడ్డి, గ్యారంటర్, D.No.16-62, మెయిన్ రోడ్, లక్ష్మీనారాయణ టెంపుల్ దగ్గర, బిక్కవోలు, తూర్పుగోదావరి జిల్లా వారి యొక్క చట్టబద్ధవారసులు. 8. శ్రీ మనుకొండ సత్తిరెడ్డి, 47-1-14/1, ఉషోదయ కాంప్లెక్స్, దానవాయిపేట, రాజమండ్రి-533103, తూర్పుగోదావరి జిల్లా, ఆం.ప్ర. వారి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌నకు రావల్సిన బకాయి 30.09.2026 నాటికి రూ. 42,98,79,732/- (నలభై రెండు కోట్ల తొంభై ఎనిమిది లక్షల డెబ్బై తొమ్మిది వేల ఏడువందల ముప్పైరెండు రూపాయలు మాత్రమే) లను + 01-10-2026 నుండి వడ్డీ బకాయిని రాబట్టుకోవడానికి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన/ఛార్జిచేయబడిన అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌చే స్వాధీనత చేపట్టబడిన దిగువ వివరించబడిన స్థిరాస్తిని "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే" స్థితిలో 03/12/2026న విక్రయించబడును.

వేలం తేది మరియు సమయం: 03-12-2026, ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ 04.00 గం॥ వరకు.

ఆస్తి తనిఖీ కొరకు తేది మరియు సమయం: ముందస్తు సమాచారంతో 06-11-2026 నుండి 25-11-2026 వరకు ఉ॥ 11.00 గం॥ నుండి సా॥ 5.00 గం॥ల మధ్య

తెలిసిన ఎన్‌కంబ్రెన్స్‌లతో స్థిరాస్తి యొక్క సంక్షిప్త వివరణ దిగువ విధంగా తెలుపబడినది.

లాట్-1 (ఖాళీ భూములు): ఎ.శ్రీమతి రొండ సుస్మిత, భర్త ఆర్. శ్రీనివాస్‌రెడ్డి పేరిట SRO, సామర్లకోట యొక్క తేది: 04-12-2014 నాటి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.3979/2014, పరిధిలోని ఆస్తి విస్తీర్ణం: ఎక. 0.90 సెంట్లు, ఉన్న ప్రదేశం: తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం మండలం, SRO, సామర్లకోట గ్రామం: పిఠాపురం సర్వే నెం. 403, సరిహద్దులు: తూర్పు: ఇరిగేషన్ చానెల్, పడమర: వై.శ్రీధర్ రెడ్డి భూమి, ఉత్తరం: రైల్వే ట్రాక్, దక్షిణం: గోలి వీర్రాజు భూమి.

(బి) శ్రీ మాకరెడ్డి శ్రీధర్‌రెడ్డి, తండ్రి వై. సుబ్బారెడ్డి పేరిట SRO, సామర్లకోట యొక్క తేది: 04-12-2014 నాటి రిజిష్టర్డు సేల్ డీడ్ నం. 3978/2014 పరిధిలోని ఆస్తి. విస్తీర్ణం: ఎక. 0-68 సెంట్లు (మొత్తం ఎక. 0.95 సెంట్లలో తేది: 31-12-2015 నాటి ప్రొసీడింగ్స్ నం. 12/2015 ద్వారా ఎక. 0.27 సెంట్లు NHAI సేకరించబడినది). ఉన్న ప్రదేశం: తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం మండలం, సామర్లకోట SRO, పిఠాపురం గ్రామ పంచాయతి & గ్రామం. సర్వే నెం. 403. సరిహద్దులు: తూర్పు: ఎక. 0.90 సెంట్ల మిగతా స్థలం, పడమర: ఫ్లైఓవర్ బ్రిడ్జి (కాకినాడ నుండి పిఠాపురం రోడ్), ఉత్తరం: రైల్వేట్రాక్, దక్షిణం: శ్రీ గోలి వీర్రాజు భూమి. పైన పేర్కొన్న సరిహద్దుల మధ్యలో అన్ని అనుభోగ హక్కులతో కూడిన ఎక. 0-68 సెంట్ల స్థలం.

(సి) శ్రీ మనుకొండ సత్తిరెడ్డి, తండ్రి రామమూర్తి పేరిట గల SRO, బిక్కవోలు యొక్క తేది: 19-02-2015 నాటి రిజిష్టర్డు సేల్‌డీడ్ నెం. 531/2015 పరిధిలోని ఆస్తి. విస్తీర్ణం: ఎక. 0-68 సెంట్లు (ఎక. 0-95 సెంట్ల విస్తీర్ణంతో తేది: 31-12-2015 నాటి ప్రొసీడింగ్స్ నం. 12/2015 ద్వారా ఎక. 0-27 సెంట్లు NHAI సేకరించబడినది.) ఉన్న ప్రదేశం: తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం మండలం, సామర్ల కోట SRO, పిఠాపురం గ్రామ పంచాయత్ & గ్రామం, సర్వే నెం. 403లో సరిహద్దులు: తూర్పు: మనుకొండ పద్మావతి భూమి, పడమర: ఫ్లై ఓవర్ బ్రిడ్జి మెయిన్ రోడ్ (కాకినాడ నుండి పిఠాపురం రోడ్), ఉత్తరం: యారక రెడ్డి శ్రీధర్ రెడ్డి భూమి, దక్షిణం: ఇరిగేషన్ చానెల్. పైన పేర్కొన్న సరిహద్దుల మధ్యలో అన్ని అనుభోగ హక్కులతో కూడిన ఎక. 0.68 సెంట్లు.

(డి) శ్రీమతి మనుకొండ పద్మావతి, భర్త సత్తిరెడ్డి పేరిట SRO, బిక్కవోలు యొక్క తేది: 27-07-2015 నాటి రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నం. 532/2015 పరిధిలోని ఆస్తి విస్తీర్ణం: ఎక. 0.90 సెంట్లు, ఉన్న ప్రదేశం: తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం మండలం, పిఠాపురం సబ్ డివిజన్, పిఠాపురం తాలూకా, సామర్లకోట SRO సర్వే నెం. 403లో సరిహద్దులు: తూర్పు: ఇరిగేషన్ ఛానెల్, పడమర: మానుకొండ సత్తిరెడ్డి భూమి, ఉత్తరం: రొండ సుస్మిత భూమి, దక్షిణం: ఇరిగేషన్ ఛానెల్. పైన పేర్కొన్న సరిహద్దులతో అన్ని అనుభోగ హక్కులతో కూడిన ఎక. 0-90 సెంట్ల భూమి. లాట్ 1 క్రింద ఉన్న ఆస్తులు మొత్తం ఎక. 3.70 సెంట్లుకు బదులుగా ఎక. 2-92 సెంట్లు అని దయచేసి గమనించగలరు.

రిజర్వు ధర: రూ. 3,94,00,000/- ధరావతు: రూ. 39,40,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,00,000/-

లాట్-2: శ్రీ మనుకొండ సత్తిరెడ్డి తండ్రి రామమూర్తి పేరిట SRO, బిక్కవోలు యొక్క తేది: 13-10-2008 నాటి రిజిష్టర్డు సేల్ డీడ్ నం. 2364/2008 పరిధిలోని ఆస్తి). ఉన్న ప్రదేశం: తూర్పు గోదావరి జిల్లా, బిక్కవోలు సబ్ డివిజన్, బిక్కవోలు మండలం, బిక్కవోలు గ్రామ పంచాయత్ ఏరియా, బిక్కవోలు గ్రామం తాలూకా, బిక్కవోలు మండలం మరియు గ్రామం యొక్క R.S. No. 220/3లో ఎక. 2-14 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో ఉత్తరం వైపు ఎక. 1-14 సెంట్ల భూమి. సరిహద్దులు: తూర్పు: పుంత (పొలిమేర), పడమర: శ్రీ అనుసూరి గనిరాజు భూమి, ఉత్తరం: జిల్లా పరిషత్ భూమి, దక్షిణం: శ్రీమతి తొండపు నవీన భూమి. పైన పేర్కొన్న సరిహద్దుల మధ్యలో అన్ని అనుభోగ హక్కులతో కూడిన ఎక. 1-14 సెంట్ల స్థలం. సదరు ఆస్తి బ్యాంక్ యొక్క భౌతిక స్వాధీనతలో ఉన్నది.

రిజర్వు ధర: రూ. 1,74,00,000/- ధరావతు: రూ. 17,40,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,00,000/-

లాట్-3: శ్రీమతి రొండ సుస్మిత, భర్త ఆర్.శ్రీనివాసరెడ్డి పేరిట SRO బిక్కవోలు యొక్క తేది: 6-4-2013 నాటి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం. 1043/2013 మరియు రెక్టిఫికేషన్ డీడ్ 2300/2013 తేది: 27-7-2013 పరిధిలోని ఆస్తి) ఉన్న ప్రదేశం: తూర్పు గోదావరి జిల్లా, బిక్కవోలు సబ్ డివిజన్, బిక్కవోలు మండలం, పెద్ద బ్రహ్మదేవం గ్రామ పంచాయత్ ఏరియా, పెద్ద బ్రహ్మదేవం గ్రామం: (i) R.S. No. 413/1, ఎక. 5-82 సెంట్ల మొత్తంలో ఎక. 0-45 సెంట్లు, (ii) R.S. No. 414/1B, ఎక. 3-54 సెంట్ల మొత్తంలో ఎక. 1-60 సెంట్లు మొత్తం ఎక. 2-05 సెంట్లు. సరిహద్దులు: తూర్పు: శ్రీ తోటకూర త్రినాధ కృష్ణ గంగరాజు భూమి, పడమర: బిక్కవోలు పొలిమేర పుంత, ఉత్తరం: శ్రీ తోటకూర రాంబాబు, తోటకూర చంటిబాబు అలియాస్ రామన్న భూమి, దక్షిణం: తోటకూర సత్యనారాయణ మరియు తోటకూర సత్యారావు భూమి. సదరు ఆస్తి బ్యాంక్ యొక్క భౌతిక స్వాధీనతలో ఉన్నది.

రిజర్వు ధర: రూ. 90,00,000/-, ధరావతు: రూ. 9,00,000/- బిడ్ పెంపుదల మొత్తము: రూ. 50,000/-

పెండింగ్‌లో వ్యాజ్యాలు: లాట్-1లోని ఆస్తులు తేది: 07-03-2023 నాటి నోటిఫికేషన్ నంబర్ REFSA2/23/2022తో గ్రామీణ నిషేధిత ఆస్తి నివేదికలో కనిపిస్తున్నాయి. DRT విశాఖపట్నంలో పెండింగ్‌లో ఉన్న SA 369/2021 యొక్క తుదితీర్పుకు లోబడి ఆస్తుల అమ్మకం ఉంటుంది.

ఇ-వేలం పోర్టల్ (https://baanknet.com) ద్వారా వేలం అమ్మకం నిర్వహించాలని ప్రతిపాదించబడింది.

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ ఇ-వేలం పోర్టల్ https://sbi.bank.in/web/sbi-in-the-news/auction-notices/sarfaesi-and-others లోని లింకును చూడండి. వివరాల కోసం సంప్రదించండి. ఎస్. సాయిబాబ, ఇ-మెయిల్ ఐడి: team1samb.sec@sbi.co.in, మొబైల్ నం: 9408709424.

సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకోవడానికి రుణగ్రహీత/గ్యారంటర్‌కు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సి ఉంటుంది.

తేది: 05-11-2026, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAM బ్రాంచ్, సికింద్రాబాద్.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి : పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003. Ph : 0891 - 2739126, Mobile : 98482 49289, E-mail: sbi.10077@sbi.co.in

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ జి. నాగేశ్వరరావు, మొబైల్ నెం.97045 57261

Appendix – IV – A
[See Proviso to rules 6(2) & 8(6)]

చర & స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 6(2) & 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద చర & స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి ఋణగ్రహీత: మెస్సర్స్ హరిబాబు రైస్ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్ : శ్రీ కొండిపూడి హరిబాబు, ఎస్.నెం.862/1, వడ్లమూరు రోడ్డు, లలిత రైస్ ఇండస్ట్రీస్ ఎదురుగా, పెద్దాపురం, కాకినాడ జిల్లా - 533437. శ్రీ కొండిపూడి హరిబాబు (ప్రొప్రయిటర్), తండ్రి : సత్తిరాజు, ఎస్.నెం.862/1, వడ్లమూరు రోడ్డు, లలిత రైస్ ఇండస్ట్రీస్ ఎదురుగా, పెద్దాపురం, కాకినాడ జిల్లా - 533437. హామీదారులు: 1. శ్రీ కొండిపూడి హరిబాబు, తండ్రి: సత్తిరాజు, ఫ్లాట్ నెం.402, 4వ అంతస్తు, పుట్టా ప్రైమ్ వీర అపార్ట్‌మెంట్స్, వెంకటేశ్వర నగర్, జె.ఎన్. రోడ్డు, రాజమండ్రి - 533103. 2. శ్రీమతి కొండిపూడి పద్మలత, భర్త : శ్రీ కొండిపూడి హరిబాబు, ఫ్లాట్ నెం.402, 4వ అంతస్తు, పుట్టా ప్రైమ్ వీర అపార్ట్‌మెంట్స్, వెంకటేశ్వర నగర్, జె.ఎన్. రోడ్డు, రాజమండ్రి - 533103. 3. శ్రీ కొండిపూడి హర్షవర్ధన్, తండ్రి: శ్రీ కొండిపూడి హరిబాబు, ఫ్లాట్ నెం.402, 4వ అంతస్తు, పుట్టా ప్రైమ్ వీర అపార్ట్‌మెంట్స్, వెంకటేశ్వర నగర్, జె.ఎన్. రోడ్డు, రాజమండ్రి - 533103. వారు తేది.21-10-2024 నాటి డిమాండ్ నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి మొత్తము తేది.20-10-2024 నాటికి రూ.7,93,73,501/- (అక్షరాల ఏడు కోట్ల తొంభై మూడు లక్షల డెబ్బై మూడు వేల ఐదు వందల ఒక్క రూపాయలు మాత్రమే) మరియు ప్రస్తుత బకాయి మొత్తము తేది.06.11.2026 నాటికి రూ.10,42,59,680/- (అక్షరాల పది కోట్ల నలభై రెండు లక్షల యాభై తొమ్మిది వేల ఆరు వందల ఎనభై రూపాయలు మాత్రమే) + తేది: 07.11.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో ఉన్న దిగువ వివరించిన చర & స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిపై తేది.27-11-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారులకు ఇందుమూలముగా సూచించటమైనది.

బిడ్డర్లు వేలం తేదీకి ముందే https://baanknet.com/eauction-psb/x-login లో అనుసరించే విధానం ప్రకారం, అవసరమైన KYC పత్రాలు మరియు రిజిస్ట్రేషన్ ఫీజును సమర్పించి, అదే లింక్ https://baanknet.com/eauction-psb/x-login ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలి.

బహిరంగ ఇ-వేలం తేదీ & సమయం : 27-11-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు (ప్రతీ బిడ్‌కు 10 ని॥ల అపరిమిత పొడిగింపుతో)

చర మరియు స్థిరాస్తుల వివరములు	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు ధర (రూ.)	బిడ్ పెంపుదల (రూ.)	తనిఖీ తేది మరియు సమయం
ఆస్తి-1: కాకినాడ జిల్లా (పూర్వం తూర్పుగోదావరి జిల్లా) - 533437, పెద్దాపురం, వడ్లమూరు రోడ్డు, సర్వే నెం.862/1 లోని మెస్సర్స్ హరిబాబు రైస్ ఇండస్ట్రీస్ వారి హైపోథికేషన్‌లో ఉన్న బ్యాంక్ ఫైనాన్స్ నుండి కొనుగోలు చేసిన ఆస్తులు, హైపోథికేటెడ్ చర మరియు ఇతర ఇన్వెంటరీ ఐటమ్స్ ప్లాంట్ & మెషినరీ.	1,95,00,000/-	19,50,000/-	25,000/-	12-11-2026 నుండి 26-11-2026 వరకు, ఉ॥10 గం॥ల నుండి సా॥ 04. గం॥ల వరకు
ఆస్తి-2: రిజిష్టర్డు సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.1027/2009, తేది.26.05.2009 ప్రకారం శ్రీ కొండిపూడి హరిబాబు, తండ్రి : శ్రీ కె. సత్తిరాజు గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా), పెద్దాపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, పెద్దాపురం గ్రామం & మున్సిపాలిటీ, లలిత రైస్ మిల్ ఎదురుగా, డి.నెం.4-1-48/1 దగ్గర, ఆర్.ఎస్.నెం.862/1 లోని ఎ.8.61 సెంట్లు మొత్తం ఖాళీ స్థల విస్తీర్ణంలో తూర్పు వైపున ఎ.4.00 సెంట్లు లేదా 1.61 హెక్టార్లు లేదా 19360 చ॥గ॥లు విస్తీర్ణం గల భూమి అందు గల రైస్ మిల్ యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : పుంత దారి, పడమర: హక్కుదారుకి చెందిన ఇదే నంబర్‌లోని మిగిలిన భూమి, దక్షిణం : రోడ్డు, ఉత్తరం : గోలి సత్తిఅబ్బాయి మరియు పల్లూరి అమ్మిరాజు గార్ల భూమి.	13,00,00,000/-	1,30,00,000/-	25,000/-	
ఆస్తి-3: రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.5441/2020, తేది.31.12.2020 ప్రకారం శ్రీ కొండిపూడి హరిబాబు, తండ్రి : శ్రీ కె. సత్తిరాజు వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా), పెద్దాపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, పెద్దాపురం గ్రామం & మున్సిపాలిటీ, పద్మనాభ కాలనీ, వడ్లమూడి రోడ్డు, డి.నెం.4-1-48/బి1 దగ్గర, ఆర్.ఎస్.నెం.863/1ఎ లోని ఎ.1.07 సెంట్లు లేదా 5178.8 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం భూమి యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : వడ్లమూరు పుంత, పడమర: మారిశెట్టి బాబ్జి గారి స్థలం , దక్షిణం : పుంత, ఉత్తరం : కోన ఇమ్మానుయేల్ గారి స్థలం.	3,03,00,000/-	30,30,000/-	25,000/-	
ఆస్తి-4: రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2984/2017, తేది.29.07.2017 ప్రకారం శ్రీమతి కొండిపూడి పద్మలత, భర్త : శ్రీ కె. హరిబాబు వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం సబ్-రిజిస్ట్రీ, రాజానగరం మండలం, భూపాలపట్నం గ్రామం, భూపాలపట్నం గ్రామ పంచాయితీ వద్ద ఆర్.ఎస్.నెం.10/1 సబ్ డివిజన్ తరువాత 10/1ఇ లోని మొత్తం ఎ.0.82 సెంట్లు భూమి విస్తీర్ణం మరియు ఆర్.ఎస్.నెం.10/1 సబ్ డివిజన్ తరువాత ఆర్.ఎస్.నెం.10/1బి లోని మొత్తం ఎ.1.56 సెంట్లు విస్తీర్ణం, రెండు సర్వే నెంబర్లులోని మొత్తం విస్తీర్ణం ఎ.2.38 సెంట్లు, దీనిలో ఎ.2.37 సెంట్లు భూమి కాకినాడ డిస్ట్రిక్ట్ టౌన్ & కంట్రీ ప్లానింగ్ C.No.290/2016/DTCPO/KKD, T.L.P.No.60/2016/DTCPO/KKD వారి ద్వారా ఇంటి ప్లాట్లుగా మారనది, దీనిలో ప్లాట్ నెం.18 విస్తీర్ణం 311.11 చ॥గ॥లు, ప్లాట్ నెం.17 విస్తీర్ణం 11.11 చ॥గ॥లు, మొత్తం రెండు ప్లాటు నెంబర్లు విస్తీర్ణం 322.22 చ॥గ॥లు లేదా 269.40 చ॥మీ॥ల ఖాళీ స్థలం ఒకే ఐటమ్‌గా కలదు. దీనిలో సమీప డి.నెం.4-1-48/బి1తో ఆర్ఐఐటి కాలేజ్ దగ్గర గల అసంపూరిత ఆర్‌సిసి భవనం అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సౌకర్యాలు మొ॥ వాటితో కలదు. హద్దులు: తూర్పు : 33 అ॥ల వెడల్పు రోడ్డు - 50.00, పడమర: ఆర్.ఎస్.నెం.17 లోని మిగిలిన స్థలం - 50.00, దక్షిణం : ఆర్.ఎస్.నెం.11 లోని స్థలం - 58.00, ఉత్తరం : 33 అ॥ల వెడల్పు రోడ్డు - 58.00.	23,00,000/-	2,30,000/-	25,000/-	
ఆస్తి-5: రిజిష్టర్డు సేల్ డాక్యుమెంట్ నెం.9345/2015, తేది.10.09.2015 ప్రకారం శ్రీ కొండిపూడి హరిబాబు, తండ్రి : శ్రీ కె. సత్తిరాజు వారి పేరున గల షెడ్యూలు ఆస్తి : ఎ-షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రీ, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో, ఆర్.ఎస్.నెం.388/2 లోని ఎ.13.08 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో ఈశాన్య మూలన గల ఎ.2.00 సెంట్లు, ఆర్.ఎస్.నెం.389/3 లోని ఎ.6.71 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో ఆగ్నేయ మూలన గల ఎ.2.00 సెంట్లు, మొత్తం ఎ.4.00 సెంట్లు భూమి మరియు ఇతరుల భూమి కలిపి ఎల్.పి.నెం.8/1995 క్రింద డి.టి.సి.పి. హైదరాబాద్ వారి ద్వారా ఆమోదం పొంది "మోడల్ కాలనీ" అను పేరుతో లే అవుట్‌గా మారినది మరియు తదుపరి సదరు లే అవుట్ సవరించబడిన ఎల్.పి.నెం.7/2000 గా కలదు. దీనిలో ప్లాట్ నెం.లు 127, 128, 129, 136 మరియు 137లలోని 2,063.68 చ॥గ॥లు స్థల విస్తీర్ణంతో కలదు. హద్దులు: తూర్పు: ప్రభుత్వ పుంత - 176'-00", పడమర : ప్లాట్ నెం.లు 126 & 135ల స్థలం - 164'-01", దక్షిణం : లే అవుట్ ప్లాన్ రోడ్డు - 97'-00", ఉత్తరం : లే అవుట్ ప్లాన్ రోడ్డు - 127'-00". పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం 2,063.68 చ॥గ॥ల స్థలం, దీనిలో 146.64 చ॥గ॥లు రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ వారికి ఇవ్వబడినది, మిగిలిన విస్తీర్ణం 1917.04 చ॥గ॥లు, దీనిలో దామాషా అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు భాగం 53 చ॥గ॥లు లేదా 44.313 ॥మీ॥ల స్థలం అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు. బి-షెడ్యూలు: పుట్టాస్ ప్రైమ్ వీర అను పేరు గల అపార్ట్‌మెంట్ (స్టిల్ట్ + జి + 5 పై అంతస్తులు) నాల్గవ అంతస్తు నందు 1733 చ॥అ॥లు ప్లింత్ ఏరియాతో (బాల్కానీలు, కామన్ ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్‌తో సహా) గల ఫ్లాట్ నెం.402. హద్దులు: తూర్పు : ప్రవేశం & కామన్ కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, ఉత్తరం : డక్ట్.	76,00,000/-	7,60,000/-	25,000/-	

ఎన్‌కంబరెన్స్ (జంఝాటములు): అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, బ్యాంకుకు ఎటువంటి ఎన్‌కంబరెన్స్ ఉన్నట్లు నివేదించబడలేదు. బిడ్ సమర్పించడానికి ముందే, వేలానికి ఉంచిన ఆస్తుల ఎన్‌కంబరెన్స్, టైటిల్ (యాజమాన్య హక్కులు) మరియు సదరు ఆస్తిపై ప్రభావం చూపే క్లెయిమ్‌లు/ హక్కులు / బకాయిల గురించి వేలంలో పాల్గొనబోయే బిడ్డర్లు స్వంతంగా స్వతంత్ర విచారణలు చేసుకోవాలి. ఈ ఇ-వేలం ప్రకటన బ్యాంకు యొక్క ఎటువంటి నిబద్ధతను గానీ లేదా ప్రాతినిధ్యాన్ని గానీ కలిగి ఉండదు మరియు కలిగి ఉన్నట్లు పరిగణించబడదు. బ్యాంకుకు తెలిసినా లేదా తెలియకపోయినా, ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో వచ్చే అన్ని ఎన్‌కంబరెన్స్‌తో కలిపి ఈ ఆస్తులు విక్రయించబడుతున్నాయి. ఎలాంటి మూడవ పక్షం (మూడవ పార్టీ) క్లెయిమ్‌లు/ హక్కులు / బకాయిలకు అధీకృత అధికారి లేదా సెక్యూర్డ్ క్రెడిటార్‌లు ఏవిధంగానూ బాధ్యత వహించదు. TDS / GST / ఇతర పన్నులను కొనుగోలుదారుడే భరించాలి. అలాగే వర్తించే స్టాంప్ డ్యూటీలు / అదనపు స్టాంప్ డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు మొదలైనవాటిని, మరియు అన్ని రకాల చట్టబద్ధమైన / చట్టబద్ధంకాని బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్మెంట్ ఛార్జీలు, ఫీజులు మొదలైన వాటిని కూడా కొనుగోలుదారుడే భరించాల్సి ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను లేదా CM/Case Lead Officer Mob.No.97045 57261 & City Case Officer Mob.No.98482 49289 వారిని సంప్రదించవచ్చును.

ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.

గమనిక : ఏదైనా వివాదం తలెత్తితే ఆంగ్ల అనువాదమే చెల్లుబాటు అవుతుంది.

తేది:07-11-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా